పాత కడప చెరువు బోటింగ్‌ను పున:ప్రారంభించాలి: సీపీఐ

విశాలాంధ్ర–కడప రూరల్ : మూతపడిన పాత కడప చెరువు బోటు షికారు కేంద్రంను వెంటనే పున: ప్రారంభించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎన్. వెంకటశివ కోరారు. సోమవారం కలెక్టరేట్ స్పందనలో సిపిఐ నాయకులు స్పెషల్ కలెక్టర్ రామ్మోహన్‌కు వినతిపత్రం సమర్పించారు. పాత కడప చెరువు బోటింగ్ యూనిట్ ఆపరేటర్ ను పార్నపల్లె టూరిజం జలాశయ బోట్ షికారు కేంద్రంకు బదిలీ చేయడం వల్ల ఆపరేటర్ లేక దేవుని కడప బోటు షికారు కేంద్రం మూతపడిందన్నారు. ఏపీ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ బోటు షికారు యూనిట్‌కు సంబంధిత అధికార యంత్రాంగం ఆపరేటర్ నియమించకుండా, బోట్లకు మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దేవుని కడప బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సమయంలో బోటింగ్ చేసే వారి సంఖ్య కూడా పెరుగుతుందని పర్యాటకం మరుగున పడకుండా జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించాలన్నారు. స్పెషల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, నాగరాజు, నారాయణ, సుబ్బరాయుడు, అంకుశం తదితరులున్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి: కడప నగరం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీ గుడి వీధికి 6 నెలల నుంచి మున్సిపాలిటీ నీళ్లు రావడం లేదని సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ స్పందనలో స్పెషల్ కలెక్టర్ రామ్మోహన్‌కు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ కాలనీ ఎదురుగా బ్రిడ్జి నిర్మాణం పనులు ఆరు నెలల క్రితం మొదలుపెట్టగా బ్రిడ్జికి అడ్డంగా ఉన్న పైప్‌లైన్‌ను కట్ చేసి నీళ్లు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయినప్పటికీ నీళ్లు వదలక పోవడంతో స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతు పక్క ఏరియా నుంచి బిందెలతో నీళ్లు మోసుకుంటూ వారాల తరబడి నిలువ పెట్టుకోవడంతో ఆరోగ్య సమస్య లు వస్తున్నాయన్నారు. చిన్నపిల్లలు, వయసు బారిన బడిన ముసలి అవ్వ తాతలు కనీస అవసరాలకు కూడా నీళ్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే సమస్యని పరిష్కరించాలన్నారు.

సమరయోధుల్లో అగ్రగణ్యులు నేతాజీ: తులసిరెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లె: భారత దేశ స్వాతంత్ర్య సమరయోదులలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అగ్రగణ్యుడని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లె కాంగ్రెస్ కార్యాల యంలో సోమవారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 126వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. నేతాజీ ఆనాడు స్వరాజ్యం కోసం పోరాటం చేశాడని, నేడు మనం సురాజ్యం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని తులసిరెడ్డి పేర్కొన్నారు. ఇందుకు ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త అంకితభావంతో కృషిచేయాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదురిరెడ్డి, బద్రినాథ్ పాల్గొన్నారు.

అనాథలకు స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర–వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఆశ్రమాల ల్లో సోమవారం అనాథలకు స్వీట్లు, పండ్లు సోమవారం పంపిణీ చేశారు. టీడీపీ జాతీయ ప్రధా న కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించు కుని ఆ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. షబ్బీర్ మాట్లాడు తూ రానున్నది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే ఈ నెల 27 నుంచి చిత్తూరు జిల్లా కుప్పం నుంచి ప్రారంభం కానున్న లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా నేతాజీ జయంతి

విశాలాంధ్ర– పులివెందుల: పులివెందుల పట్టణం ఎస్ఎఫ్ కార్యాల యం లో సోమవారం డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభు త్వం ఆజాది కా అమృత మహోత్సవాన్ని నిర్వహించి ఢిల్లీ లోని ఇండియా గేట్ వద్ద 28అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.

సామాజిక రుగ్మతలకు ఔషధం వేమన పద్యాలు

విశాలాంధ్ర–కాశినాయన : మండల పరిధిలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఆధ్వర్యంలో వేమన ఫౌండేషన్ అనంతపురం అప్పిరెడ్డి హరినాథరెడ్డి వారి ఆర్థిక సహాయ సహకారంతో ఈరోజు వేమన జయంతి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయులు జీ వి సుభాషిణి పాల్గొని మాట్లాడుతూ వేమన పద్యాలు సమాజమును చైతన్యపరిచేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని కొనియాడారు. వేమన పద్య పోటీలలో పాల్గొని గెలుపొందిన వారు మొదట ప్రకృతి, రెండవ సౌమ్యలత, మూడవ బేబి, నాలుగవ పవన్ కళ్యాణ్ ఐదవ సబీహా ప్రోత్సాహక బహుమతులు త్రివేణీ, అనిత, ప్రశాంతిలకు వేమన ఫౌండేషన్ వారి ప్రశంసా పత్రాలు, మూడు మెడల్స్, వేమన పుస్తకాలు కూడా అందించారు.

లోకేష్ సారథ్యంలో టీడీపీ విజయం ఖాయం

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నారా లోకేష్ ఆధ్వర్యంలో విజయ దుందుభి ముగిస్తుందని కడప టిడిపి నగర అధ్యక్షులు సానుపు రెడ్డి శివకొండ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ లోని నిరాశ్రయుల వసతి గృహంలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, నక్కల శివరాం, గన్నేపాటి మల్లేష్, నాజరాలి, పొన్నూలో సుమిత్ర, పొన్నూలో రాంప్రసాద్ రెడ్డి, వరప్రసాద్, మాసాపేట శివ, నబికోట శ్రీనివాసులు, బండి జయ శేఖర్, కొండ సుబ్బయ్య, సుబ్బరాయుడు, మురికినాటి సునీత, పెయ్యల ప్రణవతి, మురికినాటి రామాంజనేయులు, పెనుబాల ప్రేమ్ కుమార్ గాజులపల్లి రాఘవ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యధేచ్ఛగా గ్రావెల్ తరలింపు

చోద్యం చూస్తున్న అధికారులు– రాత్రి సమయాల్లో వాహనాల సంచారం– ఖనిజ సంపద లూటీ



విశాలాంధ్ర–యర్రగుంట్ల : యర్రగుంట్ల మండల సరిహద్దులోని ముద్దనూరు మండలం కొత్తపల్లె గ్రామ పంచాయతీ ప్రభుత్వ పోరంబోకు బంజరు గుట్ట భూముల నుండి కొందరు అక్రమార్కులు పెద్ద ఎత్తున గ్రావెల్ తరలించిపోతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కొత్తపల్లె సమీపంలో ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు యంత్రాల సాయంతో టిప్పర్ల ద్వారా ముఖ్యంగా ప్రొద్దుటూరుకు తరలించడం జరుగుతోంది. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేనప్పటికీ సదరు అక్రమార్కులకు రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉన్నాయన్న గుసగుస లు వినిపిస్తున్నాయి. ఈ తంతు రెండేళ్లుగా తరచూ కొనసాగుతోందని యర్రగుంట్ల, ముద్దనూరు మండలాల ప్రజలు పలువురు అంటున్నారు. గనులు, భూగర్భశాఖ, రెవెన్యూ శాఖల అనుమతులతో తవ్వాల్సిన గ్రావెల్ ఇలా దోపిడీకి గురికావడం కొత్తపల్లె గ్రామ వాసులను సైతం కలచివేస్తోంది. ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ అక్రమార్కులు రూ.లక్షలు ఆర్జిస్తున్నారని వారు అంటున్నారు. కాగా ఇక్కడి నుండి గ్రావెల్ వాహనాలు యర్రగుంట్ల మండలం సున్నపురాళ్లపల్లె గ్రామసమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి మార్గం ద్వారా ప్రొద్దుటూరు వైపు వెళుతుండాన్ని మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. ప్రొద్దుటూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వెంచర్లు వెలుస్తున్న నేపథ్యంలో అక్కడి రహదారుల ఏర్పాటుకు ఈ గ్రావెల్ తప్పనిసరి కావడంతో మంచి డిమాండ్ ఉన్నట్లు సమాచారం. ఎవరు పడితే వారు ప్రకృతి వనరులైన ఖనిజ సంపదను ఇలా దోచుకోవడం ఏమిటో ప్రజా స్వామ్య, అభ్యుదయవాదులకు అంతుపట్టలేదు. ముఖ్యంగా గ్రావెల్ వాహనాలు రాత్రి సమయాల్లో విచ్చలవిడిగా సంచరిస్తుండడం గమనార్హం. ఈ విషయం సంబంధిత శాఖల అధికారులకు తెలియంది కాదు. అయినప్పటికీ ఏ కారణం చేతనో ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇక్కడ కొనసాగుతున్న ఖనిజ సంపద దోపిడీపై పూర్తిస్థాయిలో దృష్టి సారించడం ద్వారా ప్రజల ఆస్తిని పరిరక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అంబేద్కర్ నాటకాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర–కడప రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత పీడిత ప్రజల జననేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం చరిత్ర ఆశయాలపై మంగళవారం సాయంత్రం కడప క్షేత్రంలో నిర్వహించే నాటకాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గౌరవాధ్యక్షులు జి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు పి చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ద్రావిడ సురేష్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే మునయ్య , దళిత డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు , సామాజిక కార్యకర్త తిరుపాల్ లు కోరారు. సోమవారం రారా గ్రంథాలయంలో వారు గోడపత్రాలు విడుదల చేశారు. బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర ఆయన ఆశయాలపై సంఘం శరణం గచ్ఛామి పేరుతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు రూపొందించిన నాటక ప్రదర్శన మంగళవారం సాయంత్రం 6 గంటలకు నేక్ నామ్ కళాక్షేత్రంలో ప్రదర్శించుతున్నామని ఈ నాటకాన్ని మహిళలు పురుషులు ఇద్దరూ 30 మంది కళాకారులచే అత్యంత అద్భుతంగా ప్రదర్శిస్తారని ఈ నాటకాన్ని వీక్షించేందుకు ప్రతి ఒక్కరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

ఆయాల వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర–యర్రగుంట్ల : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల ల్లో పనిచేస్తున్న ఆయాల వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏపీ ప్రభుత్వ పాఠశాలల ఆయాల యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.చాంద్‌బాషా డిమాండ్ చేశారు. తక్షణం పెండింగ్‌లో ఉన్న వేతనాలను మంజూరు చేయాలన్నారు. సంక్రాంతి పండుగకు సైతం జీతాలు అందక ఆయాల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడ్డాయని ఆయన గుర్తుచేశారు. వీరికి నెలకు రూ.11,500ల వంతున జీతం అందేటట్లు ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించని పక్షంలో ఈ నెల 30వ తేదీన కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు ఈరమ్మ, రవిశేఖర్, కొండమ్మ, లలిత, రూతు, సరస్వతి పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రుడి కల్యాణం

విశాలాంధ్ర–పులివెందుల టౌన్: స్థానిక భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం వీరభద్రస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు కనులారా వీక్షించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గూడూరు గురు ప్రసాద్, అర్చకులు బసవరాజు భక్తులు పాల్గొన్నారు.

సీపీఐ పోరుబాట పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర–వేంపల్లె: స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో సోమవారం సీపీఐ పోరుబాట కార్యక్రమాని కి సంబంధించి పోస్టర్లను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా సిపిఐ కడప జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడు తూ జగనన్న కాలనిలో సీపీఐ ఆధ్వర్యంలో జనవరి 17 నుండి ఫిబ్రవరి 6 వరకు జరిగే సీపీఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులతో కాలనీ లోని సమస్యలు తెలుసుకుని సంతకాలు సేకరించామన్నారు. జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రస్తుతం ఇస్తున్న రూ.1,80,000ల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న ధరలకు రూ.1,80,000లు ఏమాత్రం సరిపోదని, లబ్ధిదారులు అప్పులు చేసుకుని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, ఏరియా సహాయ కార్యదర్శి భాష తొండూరు మండల కార్యదర్శి మురళిచ, నాయకులు అంజనప్ప, జకరయ్య పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

విశాలాంధ్ర–కొండాపురం: 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సంధర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొండాపురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శన్ ప్రసాద్ ఆధ్వర్యంలో కొండాపురం, తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పోలీస్ సిబ్బంది స్థానిక పోలీస్‌స్టేషన్ నుండి నేషనల్ హైవే వెంబడి ఓబన్నపేట వరకు ద్విచక్ర వాహణాల్లో హెల్మెట్ ధరించి రోడ్డు భత్రవ నియమాలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, పెద్ద వాహనాల వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ట్రాఫిక్ నిభంధనలు పాటించి ప్రమాదాల నుండి ప్రాణాలు కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ల ప్రొద్దుటూరు ఎస్ఐ రవికుమార్, ఏఎస్ఐ ఉత్తంరెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని కడప జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు జీవీ రమణ తెలిపారు. సోమవారం కడప నగరంలోని వినాయక నగర్ వద్ద లారీ డ్రైవర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లతొ కలసి రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. డ్రైవర్లు పరిమితికి మించి ఓవర్లోడ్ వేసుకొని వాహనాలు నడుపుట వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అందువలన పరిమితి లోబడి వాహనాలు నడపాలన్నారు. ప్రతి సంవత్సరం వాహనమునకు ఎఫ్‌సి మరియు ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. వాహనాలను సురక్షితంగా నడపడం వలన ప్రజలతో పాటు మనము కూడా సురక్షితంగా ఇంటికి చేరుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ ఎన్జీవో జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు వైస్ ప్రెసిడెంట్ ఏవి సుబ్బయ్య మళ్లీ డ్రైవర్లు లారీ యజమానులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి అమరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కేకు కటింగ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, రాష్ట్ర యువత కార్యదర్శి కర్నాటి చంద్ర ఓబుల రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్, తెలుగుయువత ఉపాధ్యక్షులు రహిమాన్, రాజంపేట తెలుగుయువత అధ్యక్షుడు నవీన్ రెడ్డి తదితరులు కలిసి బారి కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి అమరనాథ రెడ్డి ,నెట్లపల్లి శివరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి, అక్రమార్కుల, రాక్షస పరిపాలన గద్దె దించడమే సంకల్పాంగా నాలుగు వందల రోజులు నాలుగువేల కిలోమీటర్లు కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు యువగళం పాదయాత్ర చేపడుతున్నారు. తదనంతరం యువగళం పాదయాత్రకు సంబంధించిన పోస్టర్, జెండాను తెలుగు యువత నాయకుల చేతుల మీద ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తెలుగుయువత పార్లమెంట్ కార్యనిర్వా హక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ అష్టల్, కడప తెలుగు యువత అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ప్రకాష్ నగర్ ఉదయ్ కుమార్,అకేటి అర్జున,కడప పార్లమెంట్ తెలుగు యువత బండి సంపత్ ,జిల్లా తెదేపా కార్యదర్శి సిద్దయ్య,తుట్టె రాము,మణికంట, మైనారిటీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అల్తాఫ్,తెలుగుయువత కార్యదర్శి కూనపులి రామునాయుడు, టీఎన్ఎస్ఎఫ్ చైతన్య, ఐటీడీపి మణికంత,సుబ్రహ్మణ్యం పెద్ద ఎత్తున తెలుగు యువత నాయకులు,తెదేపా కార్యకర్తలు,నారా లోకేష్ అభిమానులు పాల్గొన్నారు. అలాగే టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ ఆధ్వర్యంలో కడప నియోజకవర్గం ఇంచార్జ్ అమీర్‌బాబుతో కలిసి కడపలోని శ్రీ విజయదుర్గాదేవి ఆలయంలో నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తాను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల మనసులను గెలుచుకోవాలని, భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలవాలని కోరారు. ఈనెల 27వ తేదీ నుంచి యువగలం పేరుతో 400 రోజులు 4000 కిలోమీటర్లు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర కు ఎటువంటి ఆటంకములు లేకుండా దిగ్విజయంగా పూర్తి చేయాలని, దానికి కావలసిన దృఢ సంకల్పాన్ని, మనోధైర్యాన్ని ప్రసాదించాలని అమ్మవారిని కోరారు. అనంతరం నాయకులు కార్యకర్తలు కలిసి 108 కొబ్బరికాయలు కొట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిలాని, జనార్ధన్, మాసాపేట శివ, బిట్ట శ్రీధర్, వెంకటేష్ యాదవ్, నాసర్ అలీ, కొమ్మలపాటి సుబ్బరాయుడు, భరత్ కుమార్, సురేష్, చక్రధర్, విశ్వనాథ్ అనిల్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: బాల్య వివాహాల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు, 18ఏళ్లలోపు బాలికకు వివాహం చేస్తే చట్టప్రకారం శిక్ష తప్పదు అని అంగన్వాడి సూపర్‌వైజర్ చంద్రకళ పేర్కొ న్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలు వారి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహణ కల్పించాలని, బాల్య వివాహ నిరోధక, ఫోక్సో చట్టాల ప్రకారం విధించే శిక్షలపై ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ చట్టాలపై మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర అన్ని జిల్లాల అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని అన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే తల్లిదండ్రులు, బంధువులకు రెండేళ్లు జైలు శిక్ష అన్నారు.

హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర–కడప క్రైం : జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆధ్వర్యంలో హెల్మెట్ ధారణ పై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ హరిత హోటల్ నుండి ప్రారంభమై కోటిరెడ్డి సర్కిల్, సంధ్య సర్కిల్, ఎర్రముక్క పల్లి సర్కిల్, మహావీర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా తిరిగి హరిత హోటల్ కు చేరుకుంది. ఎస్పీ ధరించి స్వయంగా బుల్లెట్ వాహనం నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి మీరా ప్రసాద్, కడప డి.ఎస్పీ బి. వెంకట శివారెడ్డి, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ రాజా ప్రభాకర్, నగరంలోని సి.ఐలు, ఎస్.ఐలు, పోలీస్, రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

కడప హజ్ హౌస్‌ను పునః ప్రారంభించండి!

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : రాష్ట్రంలోని ముస్లింలకు అత్యంత పవిత్రంగా నెలకొ న్న కడప జిల్లా చెన్నూరు మండలం నందు గల హజ్ హౌస్ (హౌజ్ భవన్) ను వెంటనే పునః ప్రారంభించాలని కడప హజ్ హౌస్ యాక్షన్ కమిటీ జిల్లా కలెక్టర్‌కి విన్నవించుకుంటూ ఇస్తున్న వినతి పత్రం. ఈ సందర్భంగా సదరు కమిటీ సమర్పించిన వినతి పత్రంలో కడప హజ్ హౌస్ కు యుద్ధ ప్రాతిపదికన రక్షణ కల్పించాలని కమిటీ కోరుతున్నది. కడపలో రాయలసీమ ప్రాంతంలోని ముస్లింలు హజ్ యాత్ర కు వెళ్లే సౌలభ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సుమారు 30 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సదరు హజ్ హౌస్ ను 2019 సంవత్సరంలో లాంఛనంగా ప్రారంభించారు. కానీ అప్పటి నుండి ఇప్పటి వరకు సుమారుగా ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికి కడప హజ్ హౌస్ నుండి అధికారిక కార్యకలాపాల నిర్వహణ, హజ్ కార్యాలయం ప్రారంభం, హజ్ యాత్రికుల బస, హజ్ కు వెళ్లే హజ్ యాత్రికుల ఇమ్మిగ్రేషన్ తదితర అధికారిక కార్యకలాపాలు యుద్ధ ప్రాతిపదికన హజ్ హౌస్ లో ప్రారంభించాలని కమిటీ కోరుతున్నది.జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి నలుగురు రక్షక భటులను ఏర్పాటు చేయడంతో పాటుగా, కడప హజ్ హౌస్ (హజ్ భవన్) ను యుద్ధ ప్రాతిపదికన పునః ప్రారంభించాలని కడప హజ్ హౌస్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. కన్వీనర్ సంఘ సేవకులు సయ్యద్ సలవుద్దీన్ కో. కన్వనర్ లు షేక్ నజీర్ అహ్మద్ మాజీ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు అమీర్ బాబు, టీడీపీ నాయకులు తన్విర్ అహ్మద్, సోషల్ వర్కర్ జమీల్, టీడీపీ నాయకులు అన్వర్ షోషల్ వర్కర్ దస్తగిర్, ఎంఆర్ఎఫ్ జాహిరుద్దీన్ పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం టిడిపి నాయకులు సుబ్బారెడ్డి జమీల్ మొబైల్స్ అధినేత జమీల్ ఆధ్వర్యంలో పలు అన్నదాన కార్యక్రమాలు భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి హాజరై ఈ కార్యక్రమం మాట్లాడుతూ తాతకు తగ్గ మనుమడుగా, తండ్రికి తగ్గ తనయుడిగా, మామకు తగ్గ అల్లునిగా, రాష్ట్ర ప్రజలను యువతను ఉర్రూతలు ఊహిస్తున్న మా ప్రియతమ నాయకులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నా యని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముందుగా కడప ఓల్డ్ రిమ్స్ నందు ఉన్న నిరాశ్రయుల వసతి గృహమునందు అన్నదానం నిర్వహించారు. అనంతరం కొత్త రిమ్స్ హాస్పిటల్ నందు భారీ గా అన్నదానం నిర్వహించారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం నారా లోకేష్ జన్మదిన భాగంగా భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కడప నియోజకవర్గ ఇన్చార్జి అమీర్ బాబు, టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, పీరయ్య, మాసాపేట శివ, రెడ్డయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, ఇమ్రాన్, నాజర్ అలీ, శివారెడ్డి, శ్రీనివాసులు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి

విశాలాంధ్ర– కడప : స్పందన అర్జీలను పరిష్కరించేం దుకు చర్యలు తీసుకో వాలని కడప రెవెన్యూ అధికారులను ఆర్డీఓ ధర్మచంద్రారెడ్డి ఆదేశించారు. సోమవారం కడప రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో డివిజన్ నలుమూలల నుంచి పేదలు తమ భూ సమస్యల పరిష్కారానికి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ వ్యయ ప్రయాసలకు ఓర్చి సంబంధిత రెవెన్యూ అధికారుల వద్ద తమ భూ సమస్యల పరిష్కారానికి పేదలు వస్తారని వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి ప్రభుత్వ భూములు, రస్తాలు, ఆక్రమణలు, ముంపు పరిహార విషయాలు కొన్ని గ్రామాల వారు అసైన్‌మెంట్ కొరకు ప్రభుత్వ భూమిని ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ప్రతాప్‌రెడ్డి, సిసి ప్రసాద్, పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్లకు, హెల్పర్లకు కనీస వేతనం అందించాలి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: అంగన్వాడి వర్కర్లకు, హెల్పర్లకు కనీస వేతనం రూ.28వేలు జీతం అందించాలని ఆంధ్రప్రదేశ్ అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సుగుణమ్మ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై పోరుకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాలుకా అసోసియేషన్ అధ్యక్షురాలు ఎస్తేరు, జులేఖా పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి: ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వద్దు

ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఐ, ఏఐటీయుసి నిరసనలో చంద్ర, నాగసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో ఏకైక భారీ పరిశ్రమగా ఉన్న ప్రభుత్వ రంగ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీనీ ప్రైవేటీకరించాలన్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని జగన్ ప్రభుత్వం అడ్డుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి యల్.నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కడప ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. 'విశాఖ ఉక్కు -ఆంధ్రుల హక్కు', "సేవ్ విశాఖ స్టీల్ ప్లాంట్", ప్రభుత్వ ఆస్తులను అమ్మకానికి పెట్టిన బిజెపి మోడీ.. డౌన్.. డౌన్.. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చంద్ర, నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజల బలిదానాలతో రైతుల త్యాగాలతో ప్రజా ప్రతినిధుల రాజీనామాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నేడు బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అమ్మకానికి పెట్టడం దారుణమన్నారు. మోడీ కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించే పద్ధతిలో జగన్ ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర పరిధిలో కీలకంగా ఉండి, లాభాల్లో ఉన్న ఇంత పెద్ద భారీ పరిశ్రమను ఆదానికి అమ్మడానికి సిద్ధమైంటే 25 మంది ఎంపీలు కల్గిన, 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న జగన్ ప్రభుత్వం మోడీకి, అదానికి ఊడిగం చేసే దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉండడం దారుణమన్నారు. గత రెండు సంవత్సరాలుగా విశాఖ ఉక్కు ప్రవేటికరణ వద్దు అంటూ కార్మికులు, నిర్వాసితులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నా పాలకులు పెడచెవిన పెట్టడంతో ఈనెల 30న విశాఖలో భారీగా లక్ష మందితో కార్మికుల గర్జన జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్మిక గర్జనకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసనలు దీక్షలు చేపట్టినట్లు వివరించారు. 25వ తేదీన కడప కలెక్టరేట్ వద్ద దీక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆస్తులను తెగ నమ్మే బిజెపి మోడీ ప్రైవేటీకరణ విధానాలకు, మద్దతిస్తున్న జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజానీకం సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకటశివ, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.కృష్ణమూర్తి, బషీరున్నీసా, చంద్రశేఖర్, వేణుగోపాల్, సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు కేసీ బాదుల్లా, యు. మద్దిలేటి, సిపిఐ, ఏఐటియుసి నాయకులు మనోహర్ రెడ్డి, సావంత్ సుధాకర్, చాంద్ బాషా, మల్లికార్జున, కొమ్మద్ది ఈశ్వరయ్య, భాగ్యలక్ష్మి, నాగరాజు, ఆర్.బాబు, లింగన్న, భీమరాజు, బ్రహ్మం,శంకర్ నాయక్, వలరాజు, నాగిరెడ్డి, నాగేశ్వరరావు, సుబ్బరాయుడు, మైనుద్దిన్, పకీరప్ప, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచడం జీవనశైలిలో భాగం కావాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మొక్కలు నాటడం, వాటి బాగోగులు చూడడం ప్రతి పౌరుడి జీవనశైలిలో భాగం కావాల్సిన అవసరముందని ఎల్ఐసి కడప డివిజనల్ సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ అన్నారు. దేశవ్యాప్తంగా సొంతభవనాలున్న అన్ని ఎల్ఐసి సెంటర్లలో మొక్కలు నాటే కార్యక్రమం చేయాలన్న పిలుపు మేరకు సోమవారం డివిజనల్ ఆఫీస్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత దశాబ్దాలలో ఎప్పటికంటే కూడా ఇప్పుడు పర్యావరణ సమతుల్యతను సాధించడం తీవ్ర ప్రాధాన్యతను సంతరించుకుం దని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించడం, అటవీ భూమిని కాపాడుకోవడం చాలా అవసరమన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, ఎల్ఐసి కేంద్ర కార్యాలయం మార్గదర్శకాల మేరకు ఈ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమం లో అధికారు లు జగన్నాథ్ శ్రీనివాస్, ఆనందరావు, పి ఆర్ ఆర్ సి కుమార్, సరళ, సుధ, పద్మజ, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

వికలాంగులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని 25 వికలాంగుల కుటుంబాలకు సోమవారం నిత్యవసరాలను పంపిణీ చేశారు. డాక్టర్ ఇసి గంగిరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆర్ఎంపి వైద్యుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇసి గంగిరెడ్డి అందించిన వైద్యసేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, పౌరసరఫరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కౌన్సిలర్ కాంతమ్మ, ఆర్ఎంపి వైద్యుల అసోసియేషన్ అధ్యక్షులు మొగసాల పాపన్న రాయల్, కార్యవర్గ సభ్యులు డాక్లర్లు నాగిరెడ్డి, బాబ్ జాన్, సురేంద్ర బాబు, బాబా, సుబ్బయ్య ,తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఇద్దరు విద్యార్థుల చదువులకు అయ్యే ఖర్చు మొత్తం డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి భరిస్తానని విద్యా ర్థులకు భరోసా ఇచ్చారు. నారా లోకేష్ జన్మదినాన్ని పురస్క రించుకుని తన కార్యాలయంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు ఆసరాగా నిలిచారు. రానున్న కాలంలో తన ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాము. డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కేక్ కటింగ్‌లో యువత పాల్గొన్నారు. డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ లో వైసిపి పరిపాలన లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఏపీకి మళ్ళీ పునర్వైభవం కావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి. టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. నారా చంద్రబాబు,నారా లోకేష్ నాయకత్వం కావాల ని ఏపీ ప్రజలు ఎదురుచూస్తున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడాన్ని ఎవరు ఆపలేరు. రాష్ట్రంలో పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయి. జగన్ దిగిపోవాలి చంద్రబాబు పాలన రావాలి.

టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డిని గెలిపించాలని టిడిపి నేతలు కోరారు. కడప నగరంలోని పోస్ట్ ఆఫీస్, ఎమ్మార్వో కార్యాలయం, ఎస్ఎఫ్‌సి, ఎపిఐఐసి, పెన్షనర్ కార్యాలయాలలో రాం గోపాల్ రెడ్డికి మద్దతుగా కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్ధన్, టిడిపి నేత బసిరెడ్డి కృష్ణారెడ్డి ప్రచారం నిర్వహించారు. మండలిలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గళం వినిపించేందుకు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓటు వేసి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ విశ్వనాథ్, టిడిపి ఎన్ఆర్ఐ సభ్యులు ఆవుల వెంకటేష్, సూరి, పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆంగ్ల ఉచిత పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పేద విద్యార్థులకు ఆంగ్ల ఉచిత పుస్తకాలను ఎన్జీఓ అధ్యక్షులు కె.జె రమణారెడ్డి పంపిణి చేశారు. స్థానిక ఎన్జీఓ హోంలో మిస్టర్ కొర్ర ఇంగ్లీష్ అండ్ ఇంగ్లీష్ ముద్రించిన ఆంగ్ల ఉచిత పుస్తకాలను ఆవిష్కరించన అనంతరం ఎన్జీఓ అధ్యక్షులు కె.జె రఘురామిరెడ్డి మాట్లాడుతూ మిస్టర్ కొర్ర ఇంగ్లిష్ అండ్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీ మిస్టర్ కొర్ర మాస్టరు ఆధ్వర్యంలో ముద్రించిన పుస్తకాలు విద్యార్థులకు అందచేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఫ్యాకల్టీ మాస్టర్ మిస్టర్ కొర్ర మాట్లాడుతూ విద్యార్థులు సులభతరంగా ఇంగ్లీష్‌లో మాట్లాడేం దుకు ముద్రించిన పుస్తకాలను బ్యాక్‌లాగ్ విద్యార్థులకు అందచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, అనంతరాం తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు అన్నదానం

విశాలాంధ్ర-కొండాపురం: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ పుట్టినరోజు సంధర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గోరుశెట్టి బాబు ఆధ్వర్యంలో ముద్దనూరు మండలం మంగపట్నం వద్ద గల మానసిక వికలాంగుల ఆశ్రమం నందు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్, శివ, నాగిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు చాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో దాదాపు అన్ని అంగన్ వాడి కేంద్రాలలో సోమవారం చిన్నారులకు చాకెట్లు పంపిణీ చేశారు. దివంగతనేత, ప్రముఖ చిన్న పిల్లల వైద్యనిపుణులు ఇసి గంగిరెడ్డి జయంతిని వైసీపీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇసి గంగిరెడ్డి అందించిన వైద్యసేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకు లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పవర్‌లిఫ్టింగ్‌లో హర్షిత ప్రతిభ

విశాలాంధ్ర- వేంపల్లె: జాతీయస్థాయి లో నిర్వహిం చిన పవర్ లిఫ్టింగ్ లో వేంపల్లె అక్షర బాలికల జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థి హర్షిత ప్రతిభ చూపారు. మహారాష్ట్ర లోని ఔరంగాబాద్ లో జరిగిన జాతీయ స్థాయి పోటిలలో పాల్గొని నాల్గవ స్థానం కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ విజయ భారతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు మంచి పేరు తెస్తూ జాతీయ స్థాయిలో మరింతగా రాణించాలని ఆమె ఆకాంక్షించారు.

కబడ్డీ పోటీలకు రెఫరీగా రవిశంకర్

విశాలాంధ్ర- వేంపల్లె: రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీ లకు వేంపల్లె దేవి జూనియర్ కళాశాల పీడీ రవి శంకర్ ను రెఫరీగా ఎంపిక య్యారు. దీంతో తమ పాఠశాల పీడీకి అరుదైన గౌరవం దక్కినట్లు కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి తెలి పారు. రవిశంకర్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఇటువంటి గౌరవం దక్కడం అభినందనీయమన్నారు. పీడీ ఎంపిక పట్ల కళాశాల యాజమాన్యం అభినంచింది. ఇటువంటి అరుదైన అవకాశాలు రవిశంకర్‌కు మరెన్నో దక్కాలని ఆకాంక్షించారు.

ఎండీయు ఆపరేటర్ల చేతివాటం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా యర్రగుంట్ల ప్రాంతంలో రేషన్ సరుకుల వాహన (ఎండియు) ఆపరేటర్లు చేతివాటం ప్రదర్శిస్తూ కార్డుదారులను దోచుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఈ వాహనాల ద్వారా బియ్యంతో పాటు కందిపప్పు, ప్రభుత్వం కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. కిలో కందిపప్పును ప్రభుత్వం రూ.67గా ధర నిర్ణయించి అందజేస్తోంది. అయితే ఇక్కడి కొందరు ఆపరేటర్లు మాత్రం రూ.70 నుండి రూ.72 వరకు వసూలు చేసుకుంటున్నట్లు పలువురు కార్డుదా రులు వాపోతున్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కొని సబ్సిడీ ధరపై కందిపప్పును అందించేందుకు చర్యలు తీసుకోగా ఆపరేటర్ల చేతివాటంతో సామాన్య, పేద, మధ్యతర గతి కార్డుదారులు ఆర్థికంగా నష్టపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండల రెవెన్యూ అధికారులు ఆపరేటర్ల చేతివాటంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో ఈ నెల 26వ తేదీ నుండి ప్లాస్టిక్ ఫ్లెక్సీలను పూర్తిగా నిషేధిస్తున్న ట్లు మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరిం చారు. ఫ్లెక్సీలను తయారు చేయడం, ప్రదర్శించడం నిషేధిం చామన్నారు. ఫ్లెక్సీల తయారీదారులు, వ్యాపారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఇసి గంగిరెడ్డి జయంతి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణం 15 వ వార్డ్ ఎర్రగుడి పల్లి అంగన్వాడీ కేంద్రంలో కౌన్సిలర్ పురుషోత్తం డేనియల్ ఆధ్వర్యంలో దివంగతనేత ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు స్వర్గీయ ఇసిగంగిరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ ,సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డిల చేతుల మీదుగా కేకు కట్ చేసి అంగన్వాడీ కేంద్రానికి కావలసిన ప్లేట్లు ,చాపలు అందించారు. కార్యక్రమంలో లీడ్‌క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైసీపీ నాయకులు సూరి,కృష్ణమూర్తి, డేనియల్ బాబు,మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్,శంకర్ ,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ఆధ్వర్యంలో కడప ఆర్డీఓ ధర్మ చంద్రారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. కడప నగరంలోని ఆర్డీఓ ఆఫీస్‌లో ఆర్డీవో ధర్మ చంద్ర రెడ్డికి ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా కార్యదర్శి ఉద్దె మద్దిలేటి ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షులు చాంద్ బాషా మాట్లాడుతూ డిమాండ్ల సాధనకై జిల్లాలోని అన్ని స్కూళ్లలో మధ్యాహ్న భోజనం జనవరి 30 వ తేదీన బంద్ చేస్తున్నామన్నారు. మా సమస్యల వెంటనే ప్రభుత్వం దృష్టికి పంపిస్తారని ఆశిస్తున్నామని జీతాలు పెంచేం తవరకు ఈ పోరాటం ఆగదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప నగర నాయకులు గంజికుంట నాగరాజు, సుబ్బరాయుడు, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలి

విశాలాంధ్ర-పులివెందుల: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు మిద్దె మురళీ కోరారు. ఆ మేరకు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితి 2023 జనవరి 23తో పూర్తయిందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ యధావిధిగా అమలు చేస్తూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి వెళ్లకుండా పగడ్బందీగా అమలు చేసే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి. బి వెంకట రాములు మాట్లాడుతూ ఎస్‌టిఎస్‌సి ప్రతి ఒక కుటుంబానికి పథకాలు అందేలా చూడాలని అని అన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని నంద్యాల రోడ్డులో ఉంటున్న నాగినేని రమేష్ (లారీ డ్రైవర్) అనారోగ్యంతో గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారు. నరాల సంబంధిత వ్యాధితో బాధపడు తున్నడు. కాళ్లు, చేతులు సరిగా పనిచేయకపోవడంతో కుటుంబ పోషణ తో పాటు వైద్యం కోసం ఉన్న పొలం అమ్మి వైద్యం చేయించారు. మరలా జబ్బు మొదటికి రావడంతో గుంటూరులోని ప్రాణహిత హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అక్కడ 3.5 లక్ష వరకు ఖర్చు అవుతుందని చెప్పినారు. ఇప్పటికే స్తోమతకు మించి వైద్యం కోసం అధికంగా ఖర్చు చేయడంతో ఆర్థిక పరిస్థితి సరిగలేక ఇబ్బంది పడుతున్నారుఅని చుట్టుపక్కల ఉన్నవాళ్లు ఆదరణ సేవా సంస్థ కు తెలుపగా ఆదరణ సేవా సంస్థ సభ్యులు అక్కడకు వెళ్లి రమేష్ పరిస్థితిని చూసి ఆదరణ సేవా సంస్థ సభ్యుల సహకారంతో అతనికి ఒక నెలకు సరిపడు బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు,అందించడం జరిగింది. ఇంకా దాతలు ఎవరైనా రమేష్ ను ఆదుకోవాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ఆదరణ సేవా సంస్థ సభ్యులు, ప్రసన్న కుమార్,నియాజ్, టోనీ,జగదీష్, బిటి వెంకటసుబ్బయ్య. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు ప్రభుత్వ వ్యతిరేక విధానాలు

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను గడప గడపకు వివరిస్తామని టీడీపీ మండల కన్వీనరు రామముని రెడ్డి వెల్లడించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగుడు కిశోర్ చేత కేక్‌కట్ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను కార్యకర్తల మధ్య చేయడం సంతోషంగా ఉందన్నారు. టిడిపి కార్యకర్తలు సేవా కార్యక్రమాలపై కూడ దృష్టి పెట్టాలని కోరారు. టిడిపి పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి వైకాపా చేస్తున్న వ్యతిరేక విధానాలను తెలియ జేయాలని కోరారు. కార్యక్రమంలో నందిపల్లె శ్రీరాంరెడ్డి, కుప్పాలపల్లె చాపటి, ముతుకూరు లక్ష్మి నారాయణ, గంగిరెడ్డి, పాపిరెడ్డి ఇడుపులపాయ చెంద్రాయుడు వెంకటస్వామి బాబా గౌస్, సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, రెడ్డయ్య, ఆర్ వి రమేష్, ఎద్దుల శేషారెడ్డి రవికుమార్, తెలంగాణ వలి గోగుల మల్లికార్జున, మహమ్మద్, వీరబద్ర, డక్కా రమేష్‌తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారత స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, కార్యదర్శి సత్యనారాయణ, గౌరీ, సత్యం, వేణుగోపాల్ పాల్గొన్నారు. నేతాజీ కాంగ్రెస్ పార్టీకి రెండుసార్లు అధ్యక్షుడిగా పని చేశారని, భారత స్వాతంత్ర సంగరామంలో ప్రాణాలర్పించారని కొనియాడారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాల బాలికల గ్రంధాలయంలో సోమవారం స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజి సుభాష్ చంద్రబోస్ 126జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి చైతన్యసాంఘీక సేవాసంఘం అధ్యక్షులు కరుమూరి వెంకటరమణయ్య, విశ్రాంత హిందీ పండితులు దేవీ సత్యనారాయణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కరుమూరి వెంకటరమణయ్య మాట్లాడుతూ భాతరదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో సుభాష్ చంద్రబోస్ స్థానం మరువలేనిది అని అన్నారు. నేతాజి సుభాష్‌చంద్రబెస్ కలకత్తాలో సేవా కార్యక్రమాలను ప్రారంభించి సమాజసేవకు మనిషి నడుంబిగించాలని, అజ్ఞానం వల్ల ఆర్తులు దీనులు ఎందరో బాధలు, కష్టాలతో మగ్గిపోతున్నవారికి అండగా సమాజ శ్రేయస్సుకై పాటుపడాలి, మానవ సేవయే మాధవ సేవ అని వివేకానందుని రచనలు చదివి గ్రహించారని అన్నారు. ఆయన స్పూర్తి భారత జాతి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత యండీఓ రామయ్య, విశ్రాంత వైమానికి దళ అసిస్టెంట్ ఇంజనీర్ కొండయ్య, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, కృష్ణమూర్తి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని గద్దె దింపుతాం

సమాయత్తం కావాలని శ్రేణులకు 'భూపేష్' పిలుపు

ఘనంగా 'లోకేష్' పుట్టినరోజు వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకను సోమవారం స్థానిక కడప రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ నారా లోకేష్ ఉజ్వల రాజకీయ భవిష్యత్ ఉన్న నేత అని కొనియాడారు. లోకేష్ సారధ్యంలో చేపడుతున్న 'యువగళం' మహాపాదయాత్ర కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాల్సిన ఆవశ్యక్త ఎంతైనా ఉందన్నారు. యువగళం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, అభివృద్ధి నిరోధక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జరుగనున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఎన్నికల సమరానికి శ్రేణులు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల పార్టీ పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాలేపాడు మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సన్నపురెడ్డి సంజీవరెడ్డితో పాటు పసుపుల రమేష్‌రెడ్డి, సుంకర నాగేశ్వరరావు, మల్లేష్, పెద్దసేత్, ఇమాంసాహెబ్, టైలర్ మాబు, పెనుగొండ శ్రీనివాసులు, వల్లెపు సుధాకర్, పులికొండ, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

వడ్డెర కార్పొరేషన్‌చే ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నల్లగుట్ట పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి ఆంజనేయులు నియమించబడ్డారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న డైరెక్టర్లు అందరినీ కొనసాగిస్తూ పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రామాపురంలోని వైసీపీ కార్యాలయంలో శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ చేసే పథకాలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నాయా లేదా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన నాయకులకు ఆదేశించారు. 2024లో జరగబోయే ఎన్నికల్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఎంపీపీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు పార్టీ కోసం పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి మాసన వెంకటరమణ, సింగిల్ విండ్ అధ్యక్షుడు అయోధ్య పురం పెద్దిరెడ్డి, వైయస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి, వైసీపీ నాయకులు కనపర్తి చెన్నారెడ్డి, చినరెడ్డి మలిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, సత్య సుకుమార్ రెడ్డి, హరినాథ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రతా వారోత్సవాల పై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరిలోని యల్లమ్మ గుడి ఆవరణలో జరిగిన 53 వ బెటాలియన్ ఇండియన్ టిబెటన్ బోర్డర్ పోలీసు వారి ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రతా వారోత్సవాలు మరియు అవగాహనా సదస్సులో డి.వై కమాండెంట్ సామ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు పై వాహనాలు నడిపే డ్రైవర్లు మరియు రోడ్డు పై నడిచే పాదచారులు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్గి ఉండాలని ఆయన అన్నారు తరువాత మాట్లాడిన వాయల్పాడు సి.ఐ బి.యన్. సురేష్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా వాహనానికి సంబంధించిన ఫిట్ నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌లు కలిగిఉండాలని అలాగే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు విదిగా హెల్మెట్ దరించాలని ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదని వాహనం నడిపే సమయంలో చరవాణి లో మాట్లాడం నిషిద్ధం అని వాహనచోదకులు విదిగా సీటుబెల్ట్ పెట్టుకోవాలని పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి ప్రయాణించడం నేరమని అన్నారు ఈకార్యక్రమంలో ఐటిబిపి అసిస్టెంట్ కమాం డెంట్ రంజా కుమార్, కలికిరి ఎస్ఐ లోకేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు ఐటిబిపి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ అధికారుల జాయింట్ సెక్రెటరీగా తులసిరెడ్డి

విశాలాంధ్ర- రామాపురం : అన్నమయ్య జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన కమిటీ ఏర్పడింది. ఈ కమిటీకి రామాపురం మండలం హసనాపురం గ్రామానికి చెందిన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ తులసిరెడ్డి జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల సమస్యలు తీర్చేందుకు తమ వంతు కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికైన తులసి రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నేతాజీ సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని బిజెపి కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి సందర్భంగా కోడూరు టౌన్ లో శ్రీనివాసులు తన కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శీను మాట్లాడుతూ క్రమశిక్షణ దేశభక్తి దైవభక్తి ఉన్న సేవా తత్పరుడు అని కొనియాడారు. తండ్రి మరణంతో భారత్ కు తిరిగి రాగా ఆరోగ్యం క్షీణిస్తే చికిత్స కోసం ప్రజలు అందరూ చందాలు వేసుకొని మరి వియన్నా కు పంపారన్నారు. ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బత్తల సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊటుకూరు చలపతి, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు బత్తల సరస్వతమ్మ, తోట లక్ష్మీనారాయణ, మద్రిపల్లి బాబు, ఆముదాల ఈశ్వరయ్య తదితరులు నివాళులర్పించారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

విశాలాంధ్ర - రామాపురం : మహిళలు ఆత్మరక్షణ క్రీడలపై అవగాహన కలిగి ఉండాలని అంతర్జాతీయ కరాటే క్రీడాకారిణి విజయలక్ష్మీ విజయ్ కుమార్‌లు అన్నారు. వారు మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో సోమవారం మహిళలు విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రతి మహిళ ఆత్మ స్థైర్యంతో ముందుకెళ్లినప్పుడే లక్ష్యాలను చేరుకొంటారని పేర్కొన్నారు. సోమవారం రామాపురం మండలంలోని నల్లగుట్ట పల్లె గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాలలో విద్యార్థినులకు కరాటే విద్యపై శిక్షణ, అవగాహక కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలకు రక్షణ కరువైందని, ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణ క్రీడలపై అవగాహన పెంచుకోవాలన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి సమస్యలు ఎదురవుతాయని, వాటిని ఎదురించి నిలబడితే భవిష్యత్తులో విజయం సొంతమవుతుందన్నారు. ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణ క్రీడలపై శిక్షణ తీసుకుని, దృఢంగా తయారవ్వాలన్నారు. అలాగే గ్రామాల్లోని తల్లిదండ్రులు బాల్య వివాహాలు ఎక్కువ చేస్తున్నారని, వాటిని ఎదిరించి తల్లిదండ్రులకు అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్వో శారద, నోబుల్ సేవా సంస్థ ప్రతినిధులు పట్టెం కిరణ్ గంగిరెడ్డి, వెంకటసుబ్బయ్య, ప్రేమకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కలికిరి: నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కలికిరి నుచ్చి పీలేరుకు వెళ్లి అక్కడ పుంగనూరు నియోజకవర్గం రొంపిచర్ల మండలంలో అక్రమంగా అరెస్ట్ చేసిన మైనారిటీ యువకులను పీలేరులో ని సబ్ జైలుకు వెళ్లి ఖైదీలులను పరమర్శించి టీ డీ పీ ఈసారి గెలిస్తోంది అధికారం వచ్చాక అన్నీ విధాల మీ కుటుంబాలను ఆదుకుంటాము అని మనోదైర్యం చెప్పి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిచాము హనీఫ్ తెలిపినారు ఈ కార్యక్రమంలో , టీడీపీ కడప ఇంచార్జ్ అమీర్ బాబు, మొహమ్మద్ సోహెల్, పీలేరు టీడీపీ నాయకులు కోట పల్లి బాబురెడ్డి, రెడ్డిబాషా, రియాజ్, వాల్మీపురం టీడీపీ నాయకులు సైదు,సయ్యద్ బాషా, మున్వర్, సుబహన్,జావీద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్(40)వ జన్మదిన వేడుకలు సోమవారం టిడిపి ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు అధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి.కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. నారా లోకేష్ చేపట్టబోతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాచినేని విశ్వేశ్వరనాయుడు,మలిశెట్టి మురళిధర్ గౌడ్,కెకె చౌదరి,పులెల రమేష్ బాబు,కమతం నాగరాజు,గజ్జల రమణారెడ్డి,హస్తి చంద్రశేఖర్ రాజు, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు హస్తి సుప్రజ, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కటికం సునీత,ముక్కర శంకరయ్య,గడికోట సుబ్బరాయుడు, కృష్ణంరాజు,నీలకంఠయ్య,యర్రగుండ్ల జయ ప్రకాశ్, పెరుగు కిష్టయ్యనాయుడు,కొమ్మాశివ,నార్జాల హేమరాజ్,తేనేపల్లి చిన్న,వలిమి కుమార్,తులసి వెంకటేశ్వర్లు,గద్దం శ్రీరాములు,కటికం నాగరాజు, కొమరాల రాజశేఖర్ తదితరులు నారా లోకేష్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

స్పందన విజ్ఞప్తులకు శాశ్వత పరిష్కారం చూపండి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: స్పందన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా గడువు లోపల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ, డిఆర్ఓ సత్యనారాయణ, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅధికారులు స్పందన కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను శనివారం లోపల క్లియర్ అయ్యేలా చూడాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి వస్తుంటారన్నారు. స్పందన కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు, పంచాయతీరాజ్ శాఖ, సివిల్ సప్లైస్, డిపిఓ, తదితర శాఖలకు సంబంధించిన సమస్యలు వస్తుంటాయని అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాయచోటి మండలం, హలీమాబాద్ వీధికి చెందిన ఎస్.గౌస్ మొహుద్దీన్ సర్వేనెంబర్ 804 లో3 ఎకరాల భూమి ఇతరులు ఆక్రమించుకున్నారని విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు వినతి పత్రాను జత చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

సాగులో ఉన్న దళిత కుటుంబాలకి పట్టాలు ఇవ్వాలి - సిపిఐ నేతలు డిమాండ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేయడం జరిగినది అనంతరం జాయింట్ కలెక్టర్ అన్సారియాకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు జ్యోతి చిన్నయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖ్య విశ్వనాథ నాయక్, సుధీర్‌లు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా సాగులో ఉన్నటువంటి దళితులకు అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలు ఇవ్వకుండా ఎటువంటి అసైన్మెంట్ కమిటీ లేకుండా అగ్రకులాల వారికి ఏ విధంగా పట్టాలు మంజూరు చేస్తారని ఆ విధంగా ప్రవర్తించినటువంటి తాసిల్దార్ పైన చట్టపరమైన చర్యలు తీసుకొని తక్షణమే క్రిమినల్ కేసులు పెట్టిసస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి రాక

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె రేపు సాయంత్రం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మండలానికి రానున్నట్లు రాజంపేట నియోజకవర్గం నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ యర్రపురెడ్డి రవీంద్రారెడ్డి విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ, స్వర్గీయ రవీంద్రారెడ్డి విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర వైస్సార్సీపీ యువజన పార్టీ అధ్యక్షుడు, శాప్ చైర్మన్ స్వర్గీయ యర్రపురెడ్డి రవీంద్రారెడ్డి ఘన నివాళులు అర్పించడానికి తాత యర్రపురెడ్డి ఆనంద్ రెడ్డి, బాబాయ్ యర్రపురెడ్డి అజయ్ రెడ్డి కలిసి పార్టీ యువ నాయకులను పలకరించడానికి వచ్చేయుచున్న మన బైరెడ్డికి ఘన స్వాగతం పలకడానికి వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, మా కుటుంబ అభిమానులు, మండలంలోని యువకులు బైకులతో భారీగా తరలి రావాలని యర్రపురెడ్డి ఆనంద్ రెడ్డి, కన్వీనర్, యర్రపురెడ్డి అజయ్ రెడ్డి అన్నారు.

నేతాజీ పోరాటస్పూర్తి యువతకు ఆదర్శం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తి యువతకు ఎంతో ఆదర్శమని మండల విద్యాశాఖ అధికారి చెక్రియనాయక్ పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని ఏపీయుఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆపాస్ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నేతాజీ స్వతంత్ర సమరంలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేసి స్వాతంత్ర్యంసాధించడంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో యువకులలో స్వతంత్ర భావాలు నింపి సైన్యాన్ని తయారు చేసి జైహింద్ నినాదం ఇచ్చిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ఇన్ చార్జ్ కె వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.నరసింహులు, మండల కోశాధికారి మల్లయ్య, నాయకులు సుబ్బారెడ్డి, సాయి శంకర్, ఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్య నేరం

విశాలాంధ్ర-లక్కిరెడ్డి పల్లి : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బేటీ పడావో బేటి బచావోపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.బాల్య వివాహాలు చట్టరీత్యా ఎంతో నేరమని చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహాలు చేస్తే తల్లిదండ్రులకు శిక్ష పడుతుందన్నారు. చిన్నపిల్లల్లో ఆడపిల్లలకు పెళ్లి చేయకుండా గొప్ప చదువులు చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరప్రసాద్, సూపర్వైజర్లు అరుణకుమారి, తులశమ్మ, దాది చెల్లమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మిట్స్‌లో డేటా అనాలటిక్స్ విజువలేషన్

విశాలాంధ్ర-మదనపల్లి: అంగళ్ళు లోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మరియు చెన్నై లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సంయుక్తముగా కళాశాల నందు " డేటా అనలిటిక్స్ మరియు విజువలైజేషన్ " వారం రోజుల పాటు ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మరియు రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ వి. షణ్ముగనీతి, ప్రొఫెసర్ అండ్ హెడ్ సి.ఎస్.ఈ పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ డేటా అనలిటిక్స్ మరియు విజువలైజేషన్ చిన్న మరియు పెద్ద స్థాయి డేటా, రెండింటి ప్రాతినిధ్యంలో కీలక పాత్ర పోషి స్తాయి. ఈ కార్యక్రమంలో డేటాను ప్రాసెస్ చేయడానికి, విశ్లేషించడానికి మరియు దృశ్యమానం చేయ డానికి సాధారణంగా ఉపయోగించే గణాంక సాధనాల యొక్క అవలోకనాన్ని అందిస్తుంది అని అన్నారు. ఈ కోర్సు అత్యా ధునిక మోడలింగ్, విశ్లేషణ మరియు విజువ లైజేషన్ టెక్నిక్ లను కవర్ చేయడం ద్వారా అధ్యాపకులు కు నూతన టెక్నా లజీ పై ఒక అవగాహన కల్పిస్తుందని అన్నారు. ఈ కార్య క్రమం ను అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథఐ పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడు లోకేష్

విశాలాంధ్ర-నందలూరు :: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మచ్చలేని నాయకుడని టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు అన్నారు. సోమవారం నందలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి చుక్క యానాది, పాటూరు గ్రామ అధ్యక్షులు ముమ్మడిశెట్టి రమేష్, బి.ఎన్ శంకర్, గౌస్ బేగ్, టిఎన్ఎస్ఎఫ్ శివ, నరేష్, పెంచలయ్య, బుర్ర సుబ్బరాయుడు, గంగసపల్లి శీను, కనుకుర్తి వెంకటయ్య,ఎంపీ రావు, తిరుపాలు, నారపు శెట్టి శివ, ఉప్పు శెట్టి రెడ్డయ్య, తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వేగాలను తగ్గించండి ప్రాణాలను కాపాడుకోండి

విశాలాంధ్ర-మదనపల్లి: మితి మీరిన వేగం నిర్లక్ష్యం వల్ల ఘోరమైన రోడ్డు ప్రమాదాలు జరిగి చాలామంది యువత తమ విలువైనటువంటి ప్రాణాలు కోల్పోతున్నారని వారి తల్లితండ్రులకు తీరని శోఖాన్ని కలిగిస్తున్నారని మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లోమదనపల్లి పట్టణం లోని శేష సాయి కళ్యాణ మండపంలో జరిగిన యువశక్తి వాలంటీర్స్ మరియు ధాత్రి ఫౌండేషన్ సీఎం రెడ్డి అకాడమీ ఆధ్వర్యంలో జరిగినటువంటి సదస్సులో ఆయన ప్రసంగిం చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు మరియు విద్యాసంస్థల ప్రతినిధులు కూడా తమకు సహకరించాలని ఆయన సూచించారు.మదనపల్లి టూ టౌన్ ఎస్సై జి చంద్ర మోహన్ మాట్లాడుతూ వాహనాల రికార్డులు సక్రమంగా కలిగి ఉండాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో దాత్రి ఫౌండేషన్ నిర్వాహకురాలు డాక్టర్ స్వాతి సీఎం రెడ్డి అకాడమీ డైరెక్టర్ సీఎం రెడ్డి.సినీ హీరో అస్లాం.యువశక్తి వాలంటీర్స్ వ్యవస్థాపకులు గణేష్ పలు విద్యాసంస్థల ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి పట్టణ అధ్యక్షులుగా పోకల మణి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ పట్టణ అధ్యక్షులుగా పోకల సుబ్రమణ్యం (మణి)ను ఏక గ్రీవంగా ఎంపిక చేశారు. సోమవారం తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యాలయంలో నియోజక వర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందరిసమక్షంలో అందుకున్నారు. పోకల మణిని కస్తూరి అభినందించి ఘనంగా సత్కరించారు.అభిమానులు శ్రేయోభిలాషులు పూలమాలలతో ముంచెత్తారు.ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ కస్తూరి విశ్వనాథనాయుడు,బత్యాల చంగల్ రాయులు అధ్వర్యంలో పార్టీలో అందరితో కలిసి,అందరిని కలుపుకొని కష్టపడి పని చేస్తామన్నారు. తెలుగుదేశంపార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిలో చైతన్యం తీసుకువస్తామన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడతానన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాచినేని విశ్వేశ్వరనాయుడు మలిశెట్టి మురళిధర్ గౌడ్ కెకె చౌదరి పులెల రమేష్ బాబు,కమతం నాగరాజ,తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు హస్తి సుప్రజ, హస్తి చంద్రశేఖర్ రాజు, రాజంపేట పార్లమెంట్ అదికార ప్రతినిధి కటికం సునీత, ముక్కర శంకరయ్య, గడికోట సుబ్బరాయుడు, కృష్ణంరాజు, నీలకంఠయ్య, యర్రగుండ్ల జయప్రకాశ్, నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్, కొమ్మా శివ, తులసి వెంకటేశ్వర్లు,తేనేపల్లి చిన్న,కొమరాల రాజశేఖర్, వలిమి కుమార్,కటికం నాగరాజు తదితరులు పాల్గొని పోకల మణిని అభినందించారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మదనపల్లి పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ నారా లోకేష్ చిన్నతనం నుండి క్రమశిక్షణతో రాటు తేలాడని గతంలో ఆయన మీద విమర్శలు చేసిన వారందరికీ ఒక సవాల్‌గా మారాడన్నారు.ఈ కార్యక్రమంలో నవీన్ చౌదరి బాలు స్వామి వెంకటరమణ నాయుడు హరిబాబు రమణ కత్తి లక్ష్మన్న ప్రతాపం ఉషారాణి విజయమ్మ ప్రమీల పురుషోత్తం బోర్వెల్ నాయుడు ఆవుల రెడ్డప్ప నిరంజన్ నాని పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర - రామసముద్రం : రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని మదనపల్లి సహాయ వ్యవసాయ సంచా లకులు (ఏడీఏ)శివశంకర్ పేర్కొన్నారు. సోమవారం రామసముద్రం మండలం, కాప్పల్లె రైతు భరోసా కేంద్రం నందు చిరు ధాన్యాల సాగు,ప్రయోజనాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ శివశంకర్ మాట్లాడుతూ 2013వ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించారన్నారు. చిరు ధాన్యాలైన రాగి,కొర్రలు, అండు కొర్రలు,సామలు,ఊదల సాగును రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న దన్నారు. చిరు ధాన్యాలు పండించుటకు తక్కువ నీరు,ఎరువుల అవసరం వుంటుం దన్నారు. వీటికి చీడపీడల సమస్య కూడా తక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచి నారాయణమ్మ,ఎంపీటీసీ విశ్వనాథ్ రెడ్డి,ఏఓ మోహన్ కుమార్, పంచాయతీ సెక్రటరీ షబీనా,వీఏఏ అహ్మద్ బాషా,జెడ్ బీఎన్ఎఫ్ ట్రైనర్ బాబాజాన్,వాలంటీర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు: మండలం లోని ఎగువగొట్టివీడు శివాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి మాజీ టీటీడీ పాలక మండలి సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పార్టీశ్రేణులతో కలసి కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.అనంతరం కార్యకర్తలు 101 టెంకాయాలు కొట్టి త్వరలో లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని మొక్కులు చెల్లించుకున్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు డా.రామచంద్ర రెడ్డి, మిట్టేనాయక్,శేఖర్ రెడ్డి,ఆనంద్,సురేష్,జనార్దన్,రామాంజులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాయ్స్‌స్కూల్‌లో పరాక్రమ్ దివస్

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రం లోని స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశా లలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పరాక్రమ్ దివస్ వేడుకలను అదనపు ప్రధానో పాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం నేతజీ చేసిన కృషిని, అమహనీయుని త్యాగనిరతిని గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం మండలంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు స్వతంత్రోద్యమంలో నేతాజీ పాత్ర అనే అంశంపై వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఉపాధ్యాయుల చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

ఘనంగా దేశ ప్రేమ్ దివాస్

విశాలాంధ్ర-చిట్వేలి : స్థానిక ఎంఈఓ కార్యాలయ ప్రాంగణం లోను స్థానిక గ్రంధాలయంలో మానవహక్కుల సంఘం శివ నారాయణరెడ్డి కమాటం వెంకటే శ్వర్లు అధ్వర్యంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నాడు నేతాజి సుబాష్ చంద్రబోస్ జయంతి దేశ ప్రేమ్ డివాస్‌ను ఘనంగా నిర్వహించారు. సుభాస్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేనివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మహేశ్వరరావు మాట్లాడుతూ భారత స్వంతంత్రంలో ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి బ్రిటిష్ వారిని గడగడలాండించిన ధీరుడన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థచెర్మెన్ చౌడ వరం.సురేందర్ రెడ్డి, అధ్యక్షులు కంబగిరి. మ్యానిరావు అడ్వైజరి బోర్డు సభ్యులు తురక. రంగా రెడ్డి, కార్యదర్శి కె.సాయిరాం, సభ్యులు సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-రామాపురం : చిత్తూరు కర్నూలు -40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వల చెరువు ఘాట్ రోడ్డు రెండవ మలుపు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తాబడి నుజ్జు నుజ్జు అయింది. కారులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు నుంచి డి జెడ్ 791 నెంబర్ గల కారులో చిత్తూరు నుంచి కడపకు వస్తుండగా రామపురం మండలం గువ్వల చెరువు ఘాట్లో రెండో మలుపు వద్ద కు రాగానే కారు అప్ సైడ్ సైడ్ వాల్ దాటి కింద పడింది. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని పరిశీలించారు.ఈ సంఘటనలో ఎవరికి గాయాలు లేవని కారు మాత్రం డ్యామేజ్ అయినట్టు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

- ఉద్యోగులు ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా వేయాలి
- కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకం రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీష పిఎస్, రీ-సర్వే, స్పందన అర్జీలు గడపగడపకు మన ప్రభుత్వం, సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్. ఆయుష్మాన్ భారత్, తదితర అంశాలపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ, డిఆర్ ఓ సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ రీ-సర్వే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయా లన్నారు. ఈ పనులను ఆర్డీవోలు, తహాశీల్దార్లు పర్యవేక్షిస్తూ ఉండా లన్నారు. రీసర్వే పూర్తయిన చోట వివిధ కారణాలవల్ల ఇంకా భూహక్కు పత్రాలు పంపిణీ చేయని గ్రామాలలో సమస్యలు పరిష్కరించుకొని త్వరితగతిన భూహక్కుపత్రాలు పంపిణీ చేయాలన్నారు. రీ-సర్వే ముటేషన్స్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉద్యోగికి ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి చేసిందని ఉద్యోగులందరూ ఎపిఎఫ్ఆర్ఎస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని తప్పకుండా ముఖ ఆధారిత హాజరు వేయాలన్నారు. స్పందన అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ఎ లోకి వెళ్లకుండా గడువులోగా పరిష్కరిం చాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఎలోని దరఖాస్తులన్నింటినీ వేగంగా పరిష్కరించాలని పరిష్కారంకాని సమస్యలకు సరైన ఎండార్స్మెంట్ ఇచ్చి క్లోజ్ చేయాలన్నారు. లేని పక్షంలో మళ్లీ అవే సమస్యలు పునరావృతమయ్యే అవకాశ ముందన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ పూర్తి చేయించాలని మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవో లను ఆదేశించారు. జిల్లాలోని సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పకుండా వంద శాతం వేసే విధంగా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తగు పర్యవేక్షణ ఉండాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులన్నీ గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని చేసిన పనులకు సంబంధించి ఎ ప్పటికప్పుడు బిల్స్ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న వాలంటీర్ల ఖాళీలను భర్తీ చేయాలని ఎంపీడీఓలను సూచించారు. పేదల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని వైయస్సార్ కళ్యాణమస్తు పై వాలంటీర్ల ద్వారా తెలియజేసి దరఖాస్తులు ఆహ్వానించాలన్నారు. ఇందుకోసం వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని తహాశీల్దార్లకు సూచించారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిం చాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీ లలో స్మశాన వాటికలకు స్థలాలు గుర్తించాలన్నారు.

విశ్రాంతి ఉద్యోగులు డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర -గుర్రంకొండ: మండల శాఖ విశ్రాంత ఉద్యోగుల సమావేశము ఆదివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశములో 2023 సంవత్సరం డైరీ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, లైఫ్ సర్టిఫికెట్ ఈ కేవైసీ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ల మండల అధ్యక్షులు ఈసూఫ్ సాహెబ్ సెక్రటరీ హెచ్. యమ్ .మహబూబ్ అలీ ఖాన్ జిల్లా ట్రెజరర్ చాంద్ బైగ్ విశ్రాం తి ఉద్యోగులు పాల్గొన్నారు

క్యాట్ లెవెల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాజంపేట : 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మాథ్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీ క్యాట్ ఒలంపియాడ్ పరీక్షలలో ఆర్.ఎస్ రోడ్డులో గల శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటి ప్రభంజనం సృష్టించారని ఏజీఎం రమణయ్య విజేతలకు ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 4 నగదు పురస్కారాలు, 10 పతకాలు, 37 మంది విద్యార్థులు సర్టిఫికెట్లు సాధించారని తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపించడం వలన ఈ విజయం సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష, అకడమిక్ డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇన్చార్జి శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఏపీ సర్పంచుల సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీగా లలిత

విశాలాంధ్ర-గుర్రంకొండ: రాష్ట్ర సర్పంచ్ల సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీగా అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ఎల్లుట్ల సర్పంచ్ సింగంశెట్టి లలిత మురళి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విజయవాడలో సోమవారం సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎలమంచి బాబురాజేంద్ర ప్రసాద్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షు లు సింగంశెట్టి సుబ్బయ్య నియామక పత్రాన్ని విజయవాడలో అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పదవి తమపై నమ్మకంతో కేటాయించినందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి, అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు సర్పంచ్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మారమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక బ్రాహ్మణ వీధిలో వెలసి ఉన్న మారమ్మా తల్లికి చౌడవరం రఘురామిరెడ్డి కుటుంబ సభ్యుల అధ్వర్యంలో ఆదివారం నుండి సోమవారం వరకు ప్రత్యేక పూజలు హోమాలు చండీయాగం నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక అమ్మవారి శాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా అమ్మవారికి ముత్యాల చీరతో అలంకరించారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అమ్మవారిని కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు.

తల నీలాల వేలం పాట ద్వారా ఆదాయం

విశాలాంధ్ర -గుర్రంకొండ: చెర్లోపల్లి గ్రామంలో వెలిసిన రెడ్డమ్మ దేవత దేవస్థానంకు తలనీలాలు సేకరించుకొను హక్కుకు 23 -24 సంవత్సరానికి బహిరంగ వేలం దేవదాయ ధర్మాదాయ శాఖ మదనపల్లి తనిఖీ అధికారి ఎస్. శశి కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. వేలంలో ప్రొద్దుటూరు కు చెందిన కే. నరసమ్మ రూ.27,01000 కు హెచ్చు పాట పాడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి , ఈవో మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యాలకు దగ్గర కావాలంటే వ్యాధులకు దూరం కావాలి

డాక్టర్ రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: వ్యాధి రహిత సమాజం ఏ ఒక్కరి ఇద్దరితోనో సాధ్యం కాదని,అందరం వ్యాధుల నిర్మూలనకు భాధ్యత తీసుకుందా మని బాలికకు డాక్టర్ రమేష్ రెడ్డి తెలియ జేశారు. సోమవారం పీలేరు పట్టణ ఏ.పి.ఆర్.జి, హైస్కూల్ బాలికలకుక మెరుగైన ఆరోగ్యముతోనే లక్ష్యాలు సాధ్యం అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థి చికిత్స వరకు కాకుండా మంచి అలవాట్లు తో అనగా చేతులు శుభ్రత, వ్యక్తిగత శుభ్రత, తాగే నీరు,తినే ఆహారం శుభ్రత,దోమలనుండీ నిర్మూలన, వీటినుండి రక్షణ పాటిస్తే రోగాలు నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పి. హెచ్.యన్. వెంకటసుబ్బమ్మ, ఏ.యన్.యం, ఫామున్నిసా, వెంకటరత్నం, ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రోడ్డు భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర-కలికిరి: పీలేరు నియోజక వర్గం కలికిరిపట్టణం నందు సోమవారం జి. ఆర్. ఇండస్ట్రీస్ కు చెందిన రోడ్డు రవాణా శాఖ వారు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రయాణీకుల జాగ్రత్తల గూర్చి కళాశాల విద్యార్థినిలకు వివరిస్తూ ట్రాఫిక్ నియమ నిభందనల గురించి తెలిపారు. నడిచేటప్పుడు, రోడ్డు దాటుతున్నప్పుడు ,వాహనాలు నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్లు ఉపయోగించరాదని, ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇతర వాహనాలు నడుపుతున్నప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవాలని విద్యార్థిలకు సూచించారు. 1988 లో ముప్పై వేల మంది చనిపోయారని ఆ తరువాత 1989 నుండి రోడ్డు భద్రత వారోత్సవాలు ప్రారంభించడంతో అందరిలో అవగాహన కల్పించడం వల్ల అధిక మరణాల సంఖ్యనుండి తగ్గుముఖం పట్టేలా చర్యలు చేపట్టారని శ్రావణ్ తెలియజేశారు. ఇందులో భాగంగానే రోడ్డుకు సంబంధించిన చిహ్నాల గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. అంజలీ దేవీ, వైస్ ప్రిన్సిపాల్, ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్. గులాబ్ జాన్, ఇ. రేఖ, వి.స్వర్ణలత, టి.లిఖిత, జి. మాధవి, జి. శైలజ, జి. ఆర్ ఇండస్ట్రీ సిబ్బంది పాల్గొన్నారు.

మెలకువలు పాటిస్తే ప్రమాదాలను నివారించొచ్చు: ఎంవిఐ

విశాలాంధ్ర -రాజంపేట: చోధకులు వాహనాలను నడుపుతున్నప్పుడు మెలుకువలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం అన్నమయ్య డిపో గ్యారేజ్ లో డిపో మేనేజర్ రమణయ్య ఆధ్వర్యంలో వాహన చోదకులకు, మెకానిక్ లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఏటా రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో బాగానే జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సీతారామిరెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట డివిజన్లో 34 వ రోడ్డు భద్రతపై, ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహన చోదకులు సెల్ఫోన్ మాట్లా డుతూ వాహనాలు నడపరాదన్నారు. ఓవర్ టెక్ చేసేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి అన్నారు. టాపిక్ నిబంధనలు కూడా ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహన చోధకులు, మోటార్ వెహికల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌనూతల వారి నిశ్చితార్థం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: తిరుపతి లోని కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం రైల్వేకోడూరు కు చెందిన గౌనూతల వెంకటయ్య కుమారుడి నిశ్చితార్థం ఘనంగా జరిగింది.హజరైె ప్రముఖులు వధూవరులను అభినందించి ఆశీర్వదించారు.తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి,ఐస్ క్రీమ్ సెంటర్ నాగరాజు, వెంకయ్యస్వామి ఆలయం మాజీ చైర్మెన్ గౌనూతల ప్రభాకర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా గ్రీవెన్ సెల్

- అర్జీదారులకు,ప్రజలకు అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రతి సోమవా రం నాడు జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయాలకు వచ్చే గ్రీవెన్ సెల్ అర్జీదారులు, ప్రజలకు ఎం ఎల్ ఏ శ్రీకాంత్ రెడ్డి అధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం నేటితో ఏడవ వారానికి చేరుకుంది. వైఎస్ఆర్ సిపి నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ సౌజన్యంతో సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయాలకు గ్రీవెన్ సెల్ నిమిత్తం వచ్చిన అర్జీ దారులు, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా అన్నదానం వడ్డించారు.వారం వారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో దాతల సౌజన్యంతో గ్రీవెన్ సెల్ రోజున జిల్లావ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన ,నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడం హర్షణీయం, ఆదర్శనీయమంటూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు ఫయాజ్ బాష, ఫయాజుర్ రెహమాన్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి,అన్నా సలీం ,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - సుండుపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ 40వ జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మైనారిటీ నాయకులు భారీ కేకును కట్ చేసి వారికి తినిపించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు రాష్ట్ర బీసీ అధికార ప్రతినిధి శివ ప్రసాద్ నాయుడు గుట్ట బాబులు మాట్లాడుతూ ఈనెల 27వ తారీకు నారా లోకేష్ బాబు తలపెట్టిన యువగళం పాదయాత్ర కార్యక్రమానికి తన మద్దతును తెలియజేశారు. 4000 కిలోమీటర్లు జరిగే ఈ పాదయాత్రలో ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామాన్ని సందర్శిస్తూ ఒకవైపు ప్రజలు, శ్రామిక, కర్షక, రైతు కష్టాలను తెలుసుకుంటూ మరోవైపు నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వంలో రాష్ట్రానికి జరిగిన నష్టాలను వివరిస్తూ రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించాక ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రారంభించే ఈ యువగళం పేరుతో నారా లోకేష్ బాబు ఈ పాదయాత్రను మొదలు పెట్టారన్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్యభాగం దామోదర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, అన్నమయ్య జిల్లా బీసీ సాధికార అధ్యక్షులు ముంబై దుర్గా, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ నాయక్, ఎస్టీ సెల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు జయరాంనాయక్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాయచోటి ప్రధాన కార్యదర్శి శివ శంకర్, టీడిపి సీనియర్ కాపు సంఘం నాయకులు చెన్నంశెట్టి వెంకట రమణ, రామానుజులు యూసుఫ్, చంద్రమౌళి, అభి సాహెబ్, అబ్రిడ్జ్, రెడ్డి శేఖర్ రాజు, సుధాకర్ రాజు, రెడ్డి మల్లప్పనాయుడు, రమేష్ నాయుడు, రమేష్ రాజు, నాగసుబ్బయ్య, ఓబయనాయుడు, వెంకటేష్, ఇస్మాయిల్, సుబ్బరామ, రామతుల్లా, చలపతి నాయుడు, శ్రీనివాసులు, మేకల మహబూబ్ బాషా, రాజన్న, లక్ష్మీనారాయణ, విశ్వనాథ, వెంకటరమణ, రామరాజు, జిగిలి వెంకటరమణ, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సూర్య హైస్కూల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకుని బ్లేస్సి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు పుల్లగుర శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలు దేవుల్లతో సమానమని స్కూల్ విద్యార్థిని మధ్య టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించడం ఎంతగానో సంతోషకరంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఓ వేణుగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఐటీడీపి నరసింహ, కుళాయి స్వామి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు చెంద్రాయుడు, టీ రామాంజనేయులు, గణపతి, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు కె.మెరిన్ ప్రసాద్, రాంబాబు, సురేషు, చిట్టిబాబు, నామాల రఘు, చంద్ర, చెన్నూరి రాంప్రసాద్, చెన్నూరి సుదర్శన్, బాబురావు, గంగరాజు, శీను, శ్రీనివాసులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి - ఎఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అంగన్ వాడి కేంద్రాలలో పనిచేస్తున్న వర్కర్స్ ను, హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అంగనవాడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేయాలని సోమవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ నియోజకవర్గ కేంద్రం కార్యాలయం వద్ద సిడిపిఓ రాజేశ్వరికి అంగన్వాడి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ నంద్యాల సరోజినమ్మ, ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, అంగన్వాడి జిల్లా నాయకురాలు వై విజయలక్ష్మి, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఎం గంగాధర్ లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. 2022లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు.

ఇద్దరు పేద విద్యార్థులకు టీడీపీ నేత డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి చేయూత

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన ని డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో తన కార్యాలయంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు ఆసరా నిలిచి వారి కి ఎప్పుడు పెన్నుంటా ఉన్నానని తెలిపారు. ఆ ఇద్దరు విద్యార్థుల చదువులకు అయ్యే ఖర్చు మొత్తం డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి భరిస్తానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తన కార్యాలయంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు ఆసరాగా నిలిచిన వైనమన్నారు. రానున్న కాలంలో తన ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఏపీ లో వైసిపి పరిపాలన లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఏపీకి మళ్ళీ పునర్వైభవం కావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోందన్నారు. నారా చంద్రబాబు ,నారా లోకేష్ నాయకత్వం కావాలని ఏపీ ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడాన్ని ఎవరు ఆపలేరన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయని తెలిపారు. జగన్ దిగి పోవాలి చంద్రబాబు పాలన రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం ప్రభుత్వ లక్ష్యం

- డా వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పేదలకు నాణ్యమైన వైద్యం అందించ డమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలో సయ్యద్ యూసుఫ్ షా ఖాద్రీ (బండ్లపెంట) దర్గాలో రూ 1.06 కోట్ల నిధులతో అత్యాధునికంగా నిర్మించిన వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శ్రీకాంత్ రెడ్డి ప్రారంభిం చారు. పట్టణంలోని కొత్తపేట రామాపురం, తిరుపతి నాయుడు కాలనీ లలో వేరువేరుగా జరిగిన వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ గిరీష తో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. వేదపండితుల పూజలు, ముస్లిం మత పెద్దల ప్రత్యేక ప్రార్థనల మధ్య ప్రారంభ కార్యక్రమాలు జరిగాయి. సయ్యద్ యూసుఫ్ షా ఖాద్రీ దర్గాలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాల్లో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సదుపాయాలతో పాటు వైద్యాధికారులు, సిబ్బంది తగినంత స్థాయిలో ఉన్నారన్నారు. రాయచోటి పట్టణంలో 4 డా వైఎస్ఆర్ అర్బన్ క్లినిక్ లు మంజూరు అయ్యాయని, మొన్న ఒకటి, నేడు మూడు ప్రారంభించామన్నారు. నాడు నేడు తో ప్రభుత్వా సుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలులో మౌలిక వసతులను కల్పించడం జరుగుతోందన్నారు. పేదవానికి ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ మరింత పటిష్టం చేయడం జరుగు తుందన్నారు.పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలు మార్చి కల్లా పూర్తవుతాయన్నారు.ఆరోగ్య రంగంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు.కళ్ళ ముందర అభివృద్ధి పనులు సాకారం అవుచుండడం సంతోషంగా ఉంద న్నారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ వైద్య రంగంలోరాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తోందన్నారు. కార్పోరేట్ కు ధీటుగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలును నిర్మించడం జరుగుతోందన్నారు. వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మొక్కలు నాటిన కలెక్టర్, ఎంఎల్ఏ లు: కొత్తపల్లె వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ గిరీషతో కలసి ఎంఎల్ఏ శ్రీకాం త్ రెడ్డి మొక్కలు నాటా రు.

ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణాలు పరిశీలన

రాయచోటి పురపాలక సంఘం పరిధిలోని తిరుపతి నాయుడు కాలనీలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష లు పరిశీలించారు.అలాగే కొత్తపేట రామాపురం నందు రూ 1.65 లక్షల నిధులతో నిర్మితమవుతున్న కొత్తపేట రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులు, మౌలిక వసతుల నిర్మాణాలును ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, డి ఎం అండ్ హెచ్ ఓ కొండయ్య, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మదనపల్లె నియోజక వర్గ పరిశీలకులు హబీబుల్లా ఖాన్, జమాల్ ఖాన్,అలీ నవాజ్ ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి,మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాష, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి,నాగాంజలి,సబిత, జిల్లా వ్యవసాయ సలహా సభ్యుడు రవిరాజు,జయన్న నాయక్ నాయక్,ఆసీఫ్ అలీఖాన్,కొలిమీ ఛాన్ బాష,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పబ్బిశెట్టి సురేష్ కుమార్, గౌస్ ఖాన్,జిన్నా షరీఫ్, అన్నా సలీం, సుగవాసి శ్యామ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్లు జాకీర్, నవరంగ్ నిస్సార్,మహేష్ రెడ్డి, షబ్బీర్, అల్తాఫ్,అయ్యవారు రెడ్డి,హజరత్ ఖాదర్ వలీ, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,విఆర్ విద్యా సంస్థల అధినేత వి ఆర్ రెడ్డి,వంశీ, శంకర్ రెడ్డి, రియాజ్,పల్లా రమేష్, భాస్కర్,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, ఆర్ఫ్ శంకర్, కొత్తపల్లె ఇంతియాజ్,మణికంటా రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు నగరంలోని బాలుర అనాధ క్షేత్రాలయంలో ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. అనాధ క్షేత్రాలయంలో విద్యార్థులు మధ్య ఎస్సీ నాయకులు ఐటీడీపీ నాయకులు కలిసి విద్యార్థులతో కేక్ కట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఒకరినొకరు కేక్ పంచిపెట్టారు. లోకేష్ అన్న వర్ధిల్లాలి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి పుత్తా నరసింహారెడ్డి నాయకత్వం నినాదాలతో ఘనంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు టి రామాంజనేయులు, చెంద్రాయుడు, చెన్నూరి రాంప్రసాద్, నియోజకవర్గం అధ్యక్షుడు కె మెరిన్ ప్రసాద్, కొర్రపాటి ప్రవీణ్ కుమార్, గణపతి, చెన్నూరు సుదర్శన్, యువత నాయకులు నామల రఘు,అంజి, చిట్టిబాబు, బాబురావు, దేవాంజనేయులు, రాంబాబు, సురేషు, వెంకటసుబ్బయ్య, విక్రమ్, పుల్లయ్య, సురేష్, రోశయ్య, శ్రీనివాసులు, బాలయ్య, రామచంద్ర, బాబు, నియోజక వర్గ ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-జమ్మలమడుగు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ బాబు పుట్టినరోజు కేక్ కట్ చేసి టిడిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఈనెల 27వ తేదీ 400 రోజులు 4000 కిలోమీటర్లు చేపట్టబోయే యువగళం పాదయాత్రను ప్రతి ఒక్కరూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా విజయవంతం చేయాలని కోరారు. నారాలోకేష్ చేపట్టబోతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని నారాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 400 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, టిడిపి నాయకులు కళాయగిరి ఖదీర్, యనమల తులసి రెడ్డి, మహమ్మద్ రఫీ, చిన్న తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్

విశాలాంధ్ర-గాలివీడు:జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు, ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాలివీడు మండలం గుండ్లచెరువు గ్రామంలో రెండవ రోజు బండి వాండ్లపల్లె, బురుజు పల్లె,అమ్మగారి పల్లె,బురుజు పల్లె, పసల వాండ్లపల్లె లలో గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పల్లెల్లో ప్రతి గడప కూ వెళ్లి ప్రజా సమస్యలు ఆరా తీయడంతో పాటు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు . మరింత మెరుగైన పాలన సాగించేందుకు, ప్రజా సనస్యలు తెలుసుకుని వాటి సత్వర పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి,వైస్ ఎంపీపీ మిట్టపల్లె యదుభూషణ్ రెడ్డి,మాజీ మార్కెట్కమిటీ వైస్‌చైర్మన్ ఆవుల నాగ భూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

నేతాజీ జయంతి, పాజిటివ్ యాటిట్యూడ్ సాఫ్ట్ స్కిల్స్ పై వర్క్ షాప్ నిర్వహణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు పరాక్రమ్ దివస్ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మరియు ముఖ్య అతిథిగా మోటివేషనల్ స్పీకర్ మరియు సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ వి. మహేష్ బాబు, కళాశాల అధ్యాపకులు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం పాజిటివ్ యాటిట్యూడ్ మరియు సాఫ్ట్ స్కిల్స్ అంశంపై ఒకరోజు వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్ గా హాజరైన వి . మహేష్ బాబు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని, భావవ్యక్తీకరణ నైపుణ్య అభివృద్ధి తో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం, ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇంటర్వ్యూ స్కిల్స్, తరచుగా ఇంటర్వ్యూ సమయంలో ఎదురయ్యే ప్రశ్నలు మరియు వాటికి సమాధానాలు పై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ %వీ%.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో నేతాజీ పాత్ర మరువలేనిదని నేతాజీ దేశభక్తి, ధైర్యసాహసాలు , పరాక్రమం ఎందరికో ఆదర్శనీయమని పేర్కొన్నారు . నేతాజీ స్ఫూర్తితో ఎంతో మంది భారతీయులు స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు అని వివరించారు. కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్ ,అర్థమెటిక్ మరియు రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకుని ఉన్నత స్థానాలు అందుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని కళాశాలలో నిర్వహిస్తున్న ప్రతి అవగాహనా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాల అధిపతులు ,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గట్టుమీద పల్లికి ఇండ్లకు హద్దులు చూపెట్టే మోక్షం ఎప్పుడు?: సిపిఐ

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్‌ని కలిసిన సందర్భంగా రైల్వేకోడూరు నియోజక వర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ చిట్వేలు మండలంలో 2017 సంవత్సరంలో తిమ్మాయపాలెం పంచాయతీ గట్టుమీద పల్లెలో సర్వే నెంబర్2లో ఇంటి పట్టాలు మంజూరు చేశారు కానీ పట్టాలకు ఇంతవరకు హద్దులు చూపించలేదు. ఎన్నో దపాలుగా ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ రాజంపేట ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరిగి అలసిపోయిన గట్టుమీద పల్లె బిసి వాసులు 2022లో రాజంపేట ఆర్డీవో కోదండరామిరెడ్డి మండలానికి వచ్చినప్పుడు గట్టుమీద పల్లెలో ఇచ్చిన ఇంటి పట్టాలకు ఒక వారం లోపు హద్దులు చూపించాలని ఇప్పుడు ఉన్న తాసిల్దార్‌కి చెప్పడం జరిగినది కానీ ఆర్డీవో ఇంటి పట్టాలకు హద్దులు చూపించమని చెప్పి దాదాపు ఆరు నెలలు అవుతుంది. ఇంతవరకు చూపించిన పాపాన లేదు. కనుక రాజంపేట సబ్ కలెక్టర్‌ని కలిసి గట్టుమీద పల్లె సమస్యను చెప్పడం జరిగినది. సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి తొందర్లో ఇంటి పట్టాలకు హద్దులు చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతపురి నాగమ్మ, డిహెచ్‌పిఎస్ ఓబులవారి పల్లి మండల కార్యదర్శి కుప్పం నరసింహులు, జోగయ్య కనకయ్య పాల్గొన్నారు.

మిద్దె కూలి మహిళ దుర్మరణం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగులో విషాదం చోటుచేసుకుంది .జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని నాగలకట్ట వీధిలో సోమవారం మధ్యాహ్నం పాత మిద్దె కూలింది. ఈ ప్రమాదంలో నూర్జహాన్ అనే మహిళ మృతి చెందింది. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే జమ్మలమడుగు పట్టణ సీఐ సదా శివయ్య తన సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకొని జేసీబీ సహాయంతో ఇంటి శిథిలాల కింద చిక్కుకున్న మహిళను పోలీసులు, స్థానికుల సాయంతో వెలికి తీశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పరిశీలించారు.